గుడిసెవాసులకు ఇళ్లు మంజూరు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

కురవి, ఏప్రిల్ 19 : ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవి శివారులో సీపీఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసెవాసుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టులు ప్రభుత్వ భూములను గుర్తించి పేదలతో గుడిసెలు వేయించినట్లు తెలిపారు. పది నెలల క్రితం ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించి, కావాల్సిన మౌలిక సౌకర్యాలను కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా మత తత్వ, విభజన, విద్వేష రాజకీయాలను నడిపి, కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా ప్రజలసొమ్మును దోచిపెట్టిన బీజేపీకి ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్‌గౌడ్, తురక రమేశ్, బూర్గుల కృష్ణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు

సీరోలు కొనుగోలు కేంద్రం పరిశీలన

కురవి(సీరోలు), ఏప్రిల్ 19 : సీరోలు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతులు వడ్లను క్లీన్ చేసి తీసుకురావాలని సూచించారు. మట్టిపెల్లలు, చెత్త, ఇతర ధాన్యం గింజలు 1శాతం చొప్పున, పాడైన, రంగు మారిన గింజలు 5శాతం, ముడుచుకుపోయి గింజలు 3శాతం, తేమ శాతం 17శాతం ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో జయశ్రీ, డీపీఎం నళిని, ఏపీఎం సత్యనారాయణ, మండల వ్యవసాయాధికారి మంజుఖాన్, సీసీ రామారావు, ఏఈఓ శిరీష, రైతులు పాల్గొన్నారు.



అందించిన మెటీరియల్ చూపుతున్న విద్యార్థులు

విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలి

ఇనుగుర్తి, ఏప్రిల్ 19: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం శ్రమించి సాధించాలని నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఇన్సాపత్ సుమన్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నముప్పారం హైస్కూల్ విద్యార్థులకు తమ ఫౌండేషన్ తరపున పాలిటెక్నిక్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. పదో తరగతి తర్వాత ఏయే కోర్సులు ఉంటాయో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, చంద్రు తండ, జమాండ్లపల్లి గ్రామ కాపురస్తులగు శ్రీ జేజవత్ సందీప్, తండ్రి: రాంజీ, నివాసం: గ్రామము చంద్రు తండ, జమాండ్లపల్లి, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 9385/2023, తేది: 21-07-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైనా గాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూల్ ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, చంద్రు తండ, జమాండ్లపల్లి గ్రామపంచాయితి పరిధిలోని ఇ.నెం. 5-80/2A, విస్తీర్ణం: 323.91 చ.గ.లు సమము 270.82 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: మున్సిపాలిటీ రోడ్డు, పడమర: మున్సిపాలిటీ రోడ్డు, ఉత్తరం: మున్సిపాలిటీ రోడ్డు, దక్షిణం: ఆంగోతు మంగమ్మ గారి గృహము.

తేది. 19-04-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

వలిగొండ-తొర్రూరు ప్రధాన రహదారి పక్కన వేసవిలో సైతం నిండుకుండలా ఉన్న వ్యవసాయ బావి

నాడు

నాడు జలకళ నేడు వెలవెల

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా కరువు ఛాయలు కనిపించలేదు. సకాలంలో వర్షాలు కురవడంతోపాటు కాళేశ్వర జలాలతో రావడంతో తెలంగాణ సస్యశ్యామలమైంది. భూగర్భ జలాలు పెరిగి బావులు, బోర్లలో జలాలు ఉబికి వచ్చాయి. ఎక్కడ చూసినా నీళ్లే కనిపించాయి. పంటలు సమృద్ధిగా పండాయి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కరువు తాండవిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లున్నా పాలకుల నిర్లక్ష్యం వల్ల వాడుకోలేని దుస్థితి నెలకొన్నది. దీంతో భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లు, ఎండిన పోయిన పొలాలే దర్శనమిస్తున్నాయి. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం జలాల రాకతో పెద్దవంగర మండలం వలిగొండ-తొర్రూరు ప్రధాన రహదారి పక్కనే ఉన్న బావి వేసవిలో కూడా జలకళను సంతరించుకున్నది. చెంబుతో నీళ్లు ముంచుకునేలా బావి నిండా నీళ్లున్నాయి. ఈతలు కొట్టకుండా పోలీసు శాఖ ఫ్లెక్సీని ఏర్పాటు చేసింది. కానీ, నేడు అదే బావిలో నీరు ఇంకిపోతున్నది. నాడు కళకళలాడిని చెరువు.. ఇప్పుడు వెలవెల బోతున్నది. ఈత కొట్టేందుకు కూడా సరిగ్గా నీళ్లు లేవు.

-పెద్దవంగర, ఏప్రిల్ 19

నేడు

ప్రస్తుతం నీళ్లు లేక వెలవెల బోతున్న వ్యవసాయ బావి

నేడు బాస్కెట్‌బాల్ సెలక్షన్స్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19 : పట్టణంలోని జూనియర్ కళాశాల పక్కనున్న బాస్కెట్ బాల్‌గ్రౌండ్‌లో జూనియర్ బాల, బాలికల బాస్కెట్ బాల్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ ముల్లంగి ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2006 జనవరి 1 తర్వాత జన్మించిన వారు ఒరిజినల్ ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. ఎంపికైన వారిని ఈనెల 25న హైదరాబాద్‌లో జరనిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

23న మండల సభ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19 : ఈనెల 23న మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు ఎంపీపీ భూక్య మౌనిక అధ్యక్షతన ఈ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. మండల పరిషత్ గౌరవ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

ప్రవేశాలకు ఆహ్వానం

కురవి(సీరోలు), ఏప్రిల్ 19: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాల కోసం 28న పరీక్ష నిర్వహించనున్నట్లు సీరోలు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. చైతన్య తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయంలో హాజరుకావాలని సూచించారు.

ఉపాధి కూలీలకు రూ.400 చెల్లించాలి

చిన్నగూడూరు, ఏప్రిల్ 19 : ఉపాధి హామీ పనుల్లో కూలీలకు రోజూ రూ.400 చొప్పున కూలి చెల్లించాలని సీపీఎం జిల్లా నాయకుడు గునిగంటి మోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. పని కోరిన ప్రతి వ్యక్తికి జాబ్‌కార్డు అందించి 200 రోజులు పని కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా పనిచేసే చోట కూలీలకు తాగునీరు, టెంట్లు వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. కూలి డబ్బులను పనిచేసిన వారంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లింగన్న

డోర్నకల్, ఏప్రిల్ 19: పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లింగన్న అన్నారు. శుక్రవారం డోర్నకల్ మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న విప్లకారులను ఆదరించాలన్నారు. పాలకులు నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించడంలో విఫలమైందన్నారు. మోదీ పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. పాపయ్య, భాస్కర్, ఉపేందర్, సత్యం, వెంకన్న, నాగన్న, సత్యం, మహేశ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల ఘర్షణ.. మస్టర్ల చింపివేత

దంతాలపల్లి, ఏప్రిల్ 19 : జాతీయ ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీల మధ్య ఘర్షణలో మస్టర్లను చింపేశారు. ఈ ఘటన మండలంలోని బీరిశెట్టిగూడెంలో శుక్రవారం జరిగింది. గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీల మధ్య పని విషయంలో ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో ఓ కూలి పనిదినాలను హాజరు వేసే మస్టర్‌ను చింపేసినట్లు తెలిపారు. వారం రోజులు పనికి సంబంధించిన మస్టర్లను చంపేయడంతో ఇతర కూలీలు తమకు కూలి డబ్బులు వస్తాయా రావా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్కువ ధరకే సన్న బియ్యమంటూ మోసం

స్కూటీపై వచ్చి దొడ్డు బియ్యం అంటగట్టిన దుండగులు

తాము కొనుగోలు చేసిన బియ్యం బస్తాలు చూపుతున్న మహిళలు

గార్ల, ఏప్రిల్ 19 : స్కూటీపై బియ్యంతో వచ్చి నాణ్యత లేనివి అంటగట్టి మోసం చేసిన ఘటన గార్ల మండల కేంద్రంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. తమది డోర్నకల్ మండలం గొల్లగూడెం గ్రామమని, తమ పొలంలో పండించిన నాణ్యమైన సన్నబియ్యమని నమ్మబలికారు. తక్కువ ధరకే ఇస్తామంటూ మండల కేంద్రంలో మహిళలకు మూడు బస్తాలను రూ.5వేలకు అమ్మారు. దారం విప్పి చూస్తే నాణ్యత లేని దొడ్డు బియ్యం కనిపించాయి. దీంతో తాము మోసపోయినట్లు గ్రహించారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు, ఏప్రిల్ 19 : మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన గీతకార్మికుడు గునిగంటి వీరన్న కొద్దిరోజుల క్రితం కుల వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారి పడగా కాలు, చేయి కోల్పోయాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం గ్రామంలో అతడిని పరామర్శించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లూరి వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్నారెడ్డి, వెంకన్న, ముత్తయ్య, శ్రీను ఉన్నారు. చిన్నగూడూరు మండలం మేఘ్యా తండా సర్పంచ్ బాదావత్ జ్యోతిరాము కుమార్తె అనూ వివాహం మోహన్‌తో జరగ్గా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై ఆశీర్వదించారు. మైనార్టీ జిల్లా నాయకుడు ఆయూబ్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు రాంసింగ్, మంగపతిరావు, చెన్నారెడ్డి, సురేశ్, చిరంజీవి ఉన్నారు.

బాధితుడు గునిగంటి వీరన్నను పరామర్శిస్తున్న రెడ్యానాయక్

సీసీ రోడ్ల పనులు చేపట్టాలి

గార్ల, ఏప్రిల్ 19 : మద్దివంచలో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టాలని మాజీ సర్పంచ్ బాబురావు అన్నారు. శుక్రవారం మద్దివంచలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాన్నారు. గౌని భద్రయ్య, మల్లేశం, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ బాబురావు

ఎండకు తాళలేక.. జలకాలాట

పొద్దున 8గంటలకే భానుడు భగభగ మండుతున్నాడు. ఎండ తీవ్రతతో ప్రజలు బయటకు రాలేని పరిస్థితి. నర్సింహులపేట మండలం పడమటి గూడెంలో మండల కేంద్రానికి వెళ్లే దారి పక్కనున్న గంగమ్మ తల్లి గుడి బోరు వద్ద ఉన్న తొట్టి నీటిలో బాలికలు జలకాలాడారు. ఇలా ఎండ నుంచి ఉపశమనం పొందారు.

– నర్సింహులపేట, ఏప్రిల్ 19

పడమటిగూడెంలోని గంగమ్మ గుడి వద్ద నీటి తొట్టిలో ఈత కొడుతున్న బాలికలు

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మోదీ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19: ప్రజాస్వామ్యాన్ని మోదీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) కేంద్ర నాయకుడు గోకనపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. దేశంలో మూడోసారి మోడీ ప్రధాని అయితే రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు సిద్ధమవుతారని తెలిపారు. ఎన్నికల సంఘం, న్యాయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ఇతర పార్టీల్లో ఉన్న నాయకులను బెదిరిస్తూ జైలుకు పంపుతున్నారని వివరించారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. కొత్తపల్లి రవి, వీరన్న, సూర్యం, రాకేశ్, భిక్షం, యాకయ్య, అనిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

నెల్లికుదురు పీహెచ్‌సీలో షార్ట్ సర్క్యూట్

- ఎగసిపడిన మంటలు
- మందులు నిల్వఉంచే గది దగ్ధం
- మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

నెల్లికుదురు, ఏప్రిల్ 19: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పీహెచ్‌సీలో నైట్ డ్యూటీ వైద్య సిబ్బంది రాత్రి 9 గంటల ప్రాంతంలో మందులు నిల్వ ఉంచే గదిలో ఫ్యాన్ వేయడానికి ప్రయత్నించారు. దీంతో ఫ్యాన్ విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మందులకు అంటుకొని దగ్ధమయ్యాయి. వెంటనే నైట్ డ్యూటీ వైద్య సిబ్బంది ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరా కట్ చేయించారు. అనంతరం పోలీసులు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి, మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి ఆలస్యంగా చేరుకొని మంటలను ఆర్పివేశారు. అప్పటికే గదిలోని మందులు పూర్తిగా కాలిపోయాయి. షార్ట్ సర్క్యూట్ జరిగిన సమయంలో నైట్ డ్యూటీ సిబ్బంది స్పందించడంతో పెను ప్రమాదం తప్పి ఊపిరి పీల్చుకున్నారు.

పీహెచ్‌సీలో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 19 : ప్రమాదశాత్తు రైలు నుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన స్టేషన్‌ఘన్‌పూర్ శివారులో జరిగింది. జీఆర్పీ కాజీపేట ఎస్సై ఎంవై మొహినోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్‌ఘన్‌పూర్, నష్కల్ రైల్వే స్టేషన్ల మధ్య ఎగువ లైన్లో శుక్రవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో గర్తు తెలియని రైలులో ఖమ్మం జిల్లా కోమట్లగూడెం మండలం గిద్దెవానిగూడేనికి చెందిన బానోత్ గాంధీలాల్ (24) వస్తున్నాడు. ప్రమాదవశాత్తు రైలు నుంచి అతడి జారిపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడని మొహినోద్దీన్ తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించామన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి..
- మాజీ మంత్రి దయాకర్‌రావు

కొడకండ్ల, ఏప్రిల్ 19 : పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్‌కు ఘన విజయం చేకూర్చాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలిచిన పార్టీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన శుక్రవారం బూత్ స్థాయిలో కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో అందరూ ఐక్యంగా నిలిచి ముందుకెళ్లాలన్నారు. కలిసికట్టుగా పని చేసి సుధీర్‌కుమార్ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని ఎర్రబెల్లి కోరారు. కాంగ్రెస్ వైఫల్యాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు వివరించి ఓటు అడుగాలన్నారు.

బీఆర్ఎస్‌పై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. గత కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డి బురద జల్లాలని చూస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

కొడకండ్ల మండలం గుమ్మలబండ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ విజయ్‌కుమార్ శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఇతడితోపాటు బానోత్ శ్రీను, బానోత్ శంకర్, సంతోష్, బానోత్ సోమ్లు గులాబీ కండువాలు కప్పుకున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మండలంలోని రామవరం మాజీ ఉపసర్పంచ్ తండ ఆంజనేయులు కుటుంబాన్ని, కాంగ్రెస్ నాయకుడు మేటి రాములు కుటుంబాన్ని ఎర్రబెల్లి వేర్వేరుగా పరామర్శించారు. కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, సీనియర్ నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా మంగ్యానాయక్, మాజీ సర్పంచ్ మందుల శిరీషామల్లేశ్, తాళ్ల శోభన్, ఎడెల్లి రణధీర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎర్రబెల్లి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లోన్స్

★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
TW-323304

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745.
NTW-323040

VEHICLES FOR SALE

★AP25AQ-3132 RAVINDER THOTA RAPID 1.5 TDI CR ELEGANCE DIESEL 5 SEATER 2012 TS03UB-0736 SRINIVAS PINDI MAHINDRA DI 3200 FBT 2015 Auction Date 20-04-2024. Venue : Shriram Auto Mall India Ltd Bollikunta Warangal. Cont: Shriram Finance Limited H.No: 4-316, 4-317, 4-318, Ground Floor, Parkal, Warangl. Cell : 9704123166, 998976642
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565